పంట రుణమాఫీపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

• డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

రైతులకు చెక్కు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 17: ప్రభుత్వం మూడో విడుతగా పంట రుణ మాఫీ చేసినందును ఏఏ రైతులకు రుణ మాఫీ అయింది.. ఏఏ రైతులకు రుణమాఫీ కాలేదో అనే వివరాలు సేకరించి మళ్లీ మాఫీ చేయించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి బ్యాంకర్లకు సూచించారు. స్థానిక డీసీసీబీ కార్యాలయంలో శనివారం పీఏసీఎస్ చైర్మన్లు, సీఈఓ, బ్యాంకు సూపర్ వైజర్లకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 107 పీఏసీఎస్‌ల్లో 89,888 మంది రైతులకు రూ.499.98కోట్ల పంట రుణాలు ఇవ్వగా అందులో మూడు విడుతల్లో 52,708 మంది రైతులకు రూ.279.76 కోట్లు రుణమాఫీ అయిందన్నారు. ఇంకా 37,180 మందికి సంబంధించి రూ.220.22 కోట్లు మాఫీ కావాల్సి ఉందని అన్నారు. వారిలో కొందరి ఆధార్ కార్డులు, కొందరి పేర్లు, కొందరి రేషన్ కార్డుల తప్పిదాలు లాంటి సాంకేతిక సమస్యలు ఉన్నట్లు తెలిపారు. వీటిని అన్నింటిని ఈ వారం రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిష్కరించి వారికి తిరిగి మాఫీ అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే రుణమాఫీ అయిన రైతులు మళ్లీ రెన్యువల్ చేయించుకోవాలని అందుకు గాను టెస్కాబ్ నుంచి రూ.90కోట్లు వచ్చినట్లు తెలిపారు. ఇక జిల్లాకు మరో ఐదు కొత్త బ్యాంకులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. దాంతో త్వరలోనే తిప్పర్తి, ఆత్మకూర్(ఎమ్), సంస్థాన్ నారాయణ పురం, గరిడేపల్లి, దామరచర్ల మండలాల్లో నిర్మాణం చేస్తామని..మరో ఆరు బ్యాంకులకు ప్రతి పాదనలు పంపినట్లు తెలిపారు. అనంతరం రుణమాఫీకి సంబంధించిన చెక్కులను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి, పాశం సంపత్ రెడ్డి, సీఈఓ శంకర్ రావు, జీఎం నర్మద పాల్గొన్నారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయంపై దాడి తగదు

• మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, ఆగస్టు 17: సిద్దిపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి తగదని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో ఇలాంటి సంప్రదాయం కనబడలేదన్నారు. క్యాంప్ కార్యాలయంపై దాడి చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని వివరించారు.

ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందుండాలి

• మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ

కొండమల్లేపల్లి : ఆర్యవైశ్య సంఘం కొత్త కమిటీ సభ్యులు

కొండమల్లేపల్లి, ఆగస్టు 17 : ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందుండాలని దేవరకొండ మున్సిపల్ చైర్మన్, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు అల్లంపల్లి నర్సింహ అన్నారు. మండల కేంద్రంలోని వాసవీమాత ఆలయంలో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణాధ్యక్షుడిగా సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శిగా దాచేపల్లి నరేందర్, కోశాధికారిగా కర్నాటి శ్రీనువాస్‌లను ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నీలా లక్ష్మయ్య, రాచమల్ల నర్సింహ, ఊరె జనార్దన్, గౌరు వెంకటేశ్వర్లు, చంద ధనుంజయ్య, రైస్ మిల్ అ సోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకన్న, కిరాణ అసోసియేషన్ అధ్యక్షుడు సుముద్రాల కిరణ్, విడియాల రామయ్య, మిర్యాల శ్రీనివాస్, ఆల్లంపల్లి విజయ్, ముచ్చర్ల కరుణాకర్, సముద్రాల వెంకన్న, తడకమళ్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

రా రైస్ మిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి

నూతన కమిటీని అభినందిస్తున్న కిష్టయ్య, రవీందర్

చిట్యాల, ఆగస్టు 17 : రా రైస్ మిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా దుబ్బాక వెంకట్‌రెడ్డిని ఎన్నుకున్నారు. చిట్యాలలో శనివారం జరిగిన సంఘం సమావేశంలో రాచకొండ కిష్టయ్య, శేపూరి రవీందర్ సమక్షంలో వెంకట్‌రెడ్డితోపాటు ఉపాధ్యక్షుడిగా కొండూరు శేఖర్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాల వెంకన్న, కోశాధికారిగా సోమవరం శ్రీనివాసు, కార్యదర్శిగా శేఖర్, కార్యవర్గ సభ్యులుగా పీక నర్సింహ, ఆలంపల్లి ఆనంద్ కుమార్, కుంభం ఉపేందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన రాచకొండ కిష్టయ్య, శేపూరి రవీందర్‌కు నూతన కమిటీ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వినియోగదారుల హక్కుల జిల్లా జాయింట్ సెక్రటరీగా శ్రీనివాస్

శ్రీనివాస్

కట్టంగూర్, ఆగస్టు 17 : మండలంలోని పరడ గ్రామానికి చెందిన పరడ శ్రీనివాస్ అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల జిల్లా జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆ సంస్థ జిల్లా చైర్మన్ పొట్టబత్తుల సైదులు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహరించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

SSC ఒరిజినల్ మెమో పోయినది
యింజ సైదులు, S/o.వెంకటయ్య నాకు సంబంధించిన ఒరిజినల్ SSC మెమో రాజీవ్‌చౌక్ నుండి మిర్యాలగూడ పోస్టాఫీస్‌కు ఆటోలో ప్రయాస్తుండగా పోయినవి దొరికినవారు సంప్రదించండి. సెల్:8143190182.
NLG-

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్దులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

గిరిజన సంప్రదాయాలకు ప్రతీక తీజ్

• శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
• నల్లగొండ తీజ్ వేడుకల్లో పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల

తీజ్ వేడుకల్లో పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా, మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పక్కన ఎంపీ రఘువీర్‌రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు వీరేశం, బీఎల్ఆర్, జయవీర్

నల్లగొండ సిటీ, ఆగస్టు 17 : గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు తీజ్ వేడుక ప్రతీక అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం గడియారం సెంటర్‌లో నిర్వహించిన తీజ్ వేడుకల్లో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. గిరిజనులకు తీజ్ పండు గ చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంటుందన్నారు. ఈ పండుగ ద్వారా గిరిజనులు వాన లు బాగా కురిసి పంటలు పండాలని కోరుకుంటారన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జయవీర్‌రెడ్డి, వేముల వీరేశం,బత్తుల లక్ష్మారెడ్డి, ఏఎస్పీ రాములునాయక్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భగవత్‌నాయక్, లీగల్ అడ్వయిజర్ నాగార్జున నాయక్ తదితరులు ఉన్నారు.

తిప్పర్తి చౌరస్తా ను అందంగా తీర్చిదిద్దుతా : మంత్రి కోమటిరెడ్డి

తిప్పర్తి మండల కేంద్రంలోని చౌరస్తాను ఆర్ అండ్ బీ నిధులతో అందంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో రూ.10 కోట్లతో చేపట్టనున్న చౌరస్తా అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తిప్పర్తి మండల కేంద్రంలోని చౌరస్తాను అభివృద్ధి చేయడంతో పాటు సెంటర్‌లో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దాంతో పాటు చౌరస్తాలో చిరు వ్యాపారుల కోసం శిల్పకళా వేదికలో మాదిరిగా షాపులు నిర్మించి ఇవ్వనున్నామన్నారు. చౌరస్తా అభివృద్ధికి ఇప్పటికే టెండర్లు పిలిచినట్లు చెప్పారు. పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా నీటిని కిందికి వదిలి సాగర్ ప్రాజెక్టు నుంచి చెరువులు నింపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీ రఘువీర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జయవీర్‌రెడ్డి, ఆర్డీఓ రవి, ఆర్అండ్‌బీ ఎస్ఈ, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి,నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్మీ జవాన్ మహేశ్ కుటుంబానికి ఎంపీ రఘువీర్‌రెడ్డి పరామర్శ

మహేశ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి

హాలియా , ఆగస్టు 17 : నెల రోజుల క్రితం అస్సాంలో అనారోగ్యంతో మృతి చెందిన ఆర్మీ జవాన్ ఈరేటి మహేశ్ కుటుంబాన్ని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి పరామర్శించారు. శనివారం ఆయన అనుముల మండలం మదారిగూడెంలోమహేశ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశ సేవ కోసం సైన్యంలో చేరిన వాతావరణం అనుకూలించక చిన్నతనంలోనే మరణించడం బాధాకరం అన్నారు. మహేశ్ కుటుంబానికి తన వంతు సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేశ్ యాదవ్ తదితరులున్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

• బీఆర్ఎస్ నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, ఆగస్టు 17 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇప్పుడు కేవలం కొద్ది మందికి మాత్రమే చేశాడని విమర్శించారు. ఆగస్టు 15 లోపు పూర్తి రుణమాఫీ చేస్తానని దేవుడి మీద ప్రమాణం చేసి మాట తప్పాడని అని అన్నారు. అర్హులైన రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని అని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీను తుంగలో తొక్కడమే కాకుండా సిద్దిపేటలో మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల రాజేశ్ రెడ్డి, కూనూరి సైదిరెడ్డి, రఘుపతి రెడ్డి, కన్నెబోయిన అంజయ్య, ఆవుల కుమార్, ముడుసు నిశాంత్ ఉన్నారు.

అడవిదేవులపల్లి ఏఓగా సరిత బాధ్యతల స్వీకరణ

అడవిదేవులపల్లి, ఆగస్టు 17: మండల వ్యవసాయాధికారిగా గుర్రం సరిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఏటకు ఏఈఓలు, రైతులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు రావుల నరేశ్, కె.మహేశ్‌నాయక్, రైతులు ఉన్నారు.

'విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి'

శాలిగౌరారం, ఆగస్టు 17: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సీవీఎన్ పబ్లిక్ రిలేషన్ ఫౌండేషన్ ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి అన్నారు.

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గతేడాది పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఫౌండేషన్ అధ్వర్యంలో అందించిన నగదును ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పు న శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మల్లయ్య, దాచవరం జగదీశ్ బాబు, నారగోని రవి, కల్లూరి నాగరాజు గౌడ్, బండారు మహేశ్, పడాల రమేశ్ ఉన్నారు.

గొర్రెల దొంగలకు రిమాండ్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ ధర్మా

చిట్యాల, ఆగస్టు 17 : గొర్రెలను దొంగిలించే ముఠాను పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చిట్యాల పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి న సమావేశంలో విలేకరుల సమావేశంలో ఎస్ఐ ధర్మా కేసు వివరాలను వెల్లడించారు. కేతేపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన గౌరారపు వీరబాబు, త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామానికి చెందిన నీకంటి రాజశేఖర్ మరో ఆరుగురు ముఠాగా ఏర్పడి రాత్రి వేళలో మందల నుంచి గొర్రెలను అపహరిస్తున్నారు. ఈ ఎనిమిది మంది ఈ నెల 16న పెద్దకాపర్తి గ్రామ శివారులో ఓ ట్రాలీ ఆటో, రెండు కార్లు, బైక్‌పై కొందరు అనుమానాస్పదంగా తిరుగుతూ వీరబాబు, రాజశేఖర్ పోలీసులకు చిక్కారు. మిగిలిన వారు పారిపోయారు. వారు పెద్దకాపర్తి శివారులోని ఓ గొర్రెల మందలో గొర్రెలను దొంగిలించడానికి రెక్కీ నిర్వహిస్తున్నట్లు ఒప్పుకున్నారు. నిందితుల నుంచి ఆశోక్ లేలాండ్, దోస్తీ ట్రాలీ ఆటో, ఇండికా కారు, మహీంద్రా జైలో, హీరో హోండా సీబీజడ్, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై చిట్యాల, చౌటుప్పల్, భువనగిరి, హయత్‌నగర్, ఆదిభట్ల పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదైనట్లు ఉన్నట్లు చెప్పారు. సమావేశంలో కానిస్టేబుళ్లు జహీర్, మధు, సత్యనారాయణ, కలీం, సాయికుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెండ్రోజుల్లో చిట్యాలలో ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం!


దుకాణాదారులకు సమాచారం ఇస్తున్న అధికారులు

చిట్యాల, ఆగస్టు 17: చిట్యాల పట్టణంలో మరో రెండ్రోజుల్లో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు సమాచారం.ఇందులో భాగంగా ఇప్పటికే సర్వీసు రోడ్డు వెంట మార్కింగ్ చేశారు. శనివారం జాతీయ రహదారి సిబ్బంది, పోలీసులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి సర్వీసు రోడ్డు వెంట ఉన్న దుకాణాల యజమానులకు పలు సూచనలు చేశారు. మార్కింగ్‌కు ఇవతల ఉన్న నిర్మాణాలను ఆదివారం వరకు తొలగించాలని, ఒకవేళ తొలగించక పోతే తామే తొలగిస్తామని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ నివాళి

మునుగోడు, ఆగస్టు 17 : మునుగోడు మండల కేంద్రానికి చెందిన గోలి సంతోషమ్మ శుక్రవారం రాత్రి మృతి చెందారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మునుగోడు అంబేద్కర్ యువజన సంఘం, మాల మహనాడు నాయకులతో కలిసి శనివారం సంతోమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. శోభ యాత్రలో పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

అడవిదేవులపల్లి, ఆగస్టు 17: మండల కేంద్రానికి చెందిన పులుకూరి వెంకటేశ్వర్లు శనివారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, నాయకులు కొనకంచి సత్యనారాయణ పాల్గొన్నారు.

'సృజనాత్మకతను వెలికి తీయాలి'

నల్లగొండ సిటీ, ఆగస్టు 17 : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక అంశాలను వెలికి తీయాలని కనగల్ మండలం చిన్నమాదారం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మ ఉపాధ్యాయులను కోరారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన 'అవ్వా, తాతలకు ఉత్తరం రాద్దాం రండి' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇజాజ్, రమేశ్‌రెడ్డి, వాసు, ఉన్నారు.

ఆరోగ్యమిత్రల సమ్మె నోటీసులు

మిర్యాలగూడ, ఆగస్టు 17: ఆరోగ్యమిత్రల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ మిర్యాలగూడ డివిజన్ ఆరోగ్య మిత్రలు శనివారం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు తమ సమ్మె నోటీసులు అందజేశారు. ఆరోగ్య శ్రీ సిబ్బంది వేతనాలను పెంచాలని, ఆరోగ్యమిత్ర క్యాడర్ డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా మార్చాలని కోరారు. ఆరోగ్యమిత్రల వేతనం నెలకు రూ.22,750 అందించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యమిత్రలు బషీరొద్దిన్, పేరెల్లి శేఖర్, కంపసాటి నాగరాజు, చందాల ఇందిరారాణి, సుజాత పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

శాలిగౌరారం, ఆగస్టు 17: మండలంలోని వల్లాల గ్రామ పంచాయతీ పరిధిలోని జోలంవారిగూడేనికి చెందిన జంగిలి నవీన్‌కుమార్‌కు సీఎం సహాయనిధి నుంచి రూ.60వేలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్ శనివారం బాధితుడికి సంబంధిత చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదగోని కవితారామలింగయ్య, పెరుమాండ్ల నరేశ్, గుండ్లపెల్లి ఇబ్రహిం, నరిగె ఆంజనేయులు, నరేందర్ ఉన్నారు.

అసిస్టెట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు

మునుగోడు,ఆగస్టు 17 : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టుకు ఒప్పంద ప్రాతిపదికన సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా భర్తీ చేయనున్నట్లు ఎంఈఓ కూకుంట్ల నర్సింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ, తరగతి ఉత్తీర్ణత, వంట చేసిన అనుభవం కలిగి మునుగోడు మండలానికి చెందిన మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 24 వరకు తమ దరఖాస్తులను పాఠశాల ప్రత్యేకాధికారి వసంతకు అందజేయాలని, వివరాలకు సెల్‌నంబర్ 7993354867 సంప్రదించాలని సూచించారు.

విద్యార్థినికి అభినందన

కొండమల్లేపల్లి, ఆగస్టు 17 : మాదకద్రవ్యాల నిర్మూలన ఉపన్యాస పోటీల్లో జిల్లా స్థాయి పోటీల్లో జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని స్పందన ప్రథమ ర్యాంకు సాధించింది. విద్యార్థిని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూదీపాల రేఖాశ్రీధర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

• ఎమ్మెల్యే బాలూనాయక్

సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 17 : సీఎం సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు వరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. దేవరకొండ క్యాంప్ కార్యాలయంలో 60 మంది లబ్ధిదారులకు రూ.17లక్షల విలువైన మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను శనివారం ఆయన అందజేసి మాట్లాడారు. సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్యయాదవ్, కుక్కల గోవర్దన్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భవాని పవన్‌కుమార్, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజమ్మానారాయణ, చంద్రారెడ్డి తదితరులున్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

మాడ్గులపల్లి : డీ-37 కాల్వ మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

మాడ్గులపల్లి, ఆగస్టు 17: రైతుల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ధర్మాపురం గ్రామంలో డీ-37 కాల్వ మరమ్మతు పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ చేయడమే కాకుండా రైతు భరోసా ద్వారా పంట పెట్టుబడికి ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు. ధర్మాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగిస్తానన్నారు. అలాగే మండల కేంద్రంలోని వరదకాల్వ లోలెవెల్ కాల్వలో పేరుకపోయిన కంపచెట్లను, వ్యర్థాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు జేసీబీతో మరమ్మతు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, అంకతి సత్యం, నాయకులే పాల్గొన్నారు.

బోనమెత్తిన నిడమనూరు

నిడమనూరు : బోనాలతో బొడ్రాయి వద్ద ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

నిడమనూరు, ఆగస్టు 17 : శ్రావణ మాసం సందర్భంగా నిడమనూరు పట్టణం శనివారం బోనమెత్తింది. మహిళలు భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా బోనాలతో పెద్ద ఎత్తున తరలివచ్చి బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించి ప్రదక్షిణలు చేశారు. అనంతరం గ్రామదేవత ముత్యాలమ్మకు పూజల అనంతరం బోనం సమర్పించారు. ఆదివారం వనభోజనాల నిర్వహించనుండగా మహిళలు సంప్రదాయ బద్ధంగా అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్ హత్యపై వెల్లువెత్తిన నిరసన

నకిరేకల్ : ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

నల్లగొండ, ఆగస్టు 17 :కోల్‌కతా ట్రైనీ డాక్టర్ మౌనితా దేవనాథ్ హత్యను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఐఎంఏ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నల్లగొండలో ఐఎంఏ నీలగిరి బ్రాంచ్, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్స్, మెడికల్ స్టూడెంట్స్ నెట్‌వర్క్, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి క్లాక్ టవర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలు మాట్లాడుతూ డాక్టర్ మౌనితాపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లారావు, దైవాదీనం, వెంకట్ రెడ్డి, పద్మ, శ్రీకాంత్ వర్మ, రమేశ్, సమద్, నగేశ్, విజయ్, అనిల్, విజయ్ కుమార్ రెడ్డి, లీలావతి, విశ్వజ్యోతి, నరేశ్, హర్షిత,శ్రీజ, దత్త నరేశ్ పాల్గొన్నారు.

• నకిరేకల్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్ పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలలో వైద్యసేవలు నిలిపివేసి నకిరేకల్ ఏరియా ఆస్పత్రి నుండి మెయిన్‌రోడ్డు గుండా ర్యాలీ నిర్వహించారు. ఇందిరాగాంధీ సెంటర్‌లో మా నవహారం నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ఏరియా ఆస్పత్రికి చేరుకుని వైద్యురాలి మృతి కి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఐఎంఏ నకిరేకల్ అధ్యక్షుడు రాపోలు రఘునందన్, కార్యదర్శి కె.గౌతమ్‌రెడ్డి, ఆర్ఎంఓ స్వాతి, డిప్యూటీ సివిల్ సర్జన్ పూర్ణచందర్, వైద్యులు సుధాకర్, వీరబ్రహ్మం, మంజుల, సుష్మ, శ్రీనాథ్‌నాయుడు, సంతోష్ పాల్గొన్నారు.

• మిర్యాలగూడ : పట్టణంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు బంద్ చేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ఐఎంఏ మిర్యాలగూడ అధ్యక్షురాలు డాక్టర్ ముప్వా జీనవజ్యోతి, డాక్టర్లు ముప్వా రామారావు, జె.రాజు, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస రాజు, ఇంటూరు శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, బాలాజీనాయక్, నాయకులు గురుమూర్తి, గోవర్ధన్, నాయకులు మాధవి, జానిబేగం, మౌజంహుస్సేన్, రామయ్య, కొండల్‌రెడ్డి, ఖాజాహమీదొద్దిన్ పాల్గొన్నారు.

• గుర్రంపోడు : మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ నిందితులను వెంటనే శిక్షించాలి భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా వారిని బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు తూటిపల్లి రామకృష్ణ, నా యకులు రెవెల్లి కిరణ్ కుమార్ చిట్యాల గోపిరెడ్డి, భరత్,పాల్గొన్నారు.

• చందంపేట(దేవరకొండ): దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ మంగ్తానాయక్ ,వైద్యులు డాక్టర్ వేణుధర్‌రెడ్డి, శంకర్‌నాయక్, కృష్ణ, రవిశంకర్, సునీల్ పాల్గొన్నారు.

• కొండమల్లేపల్లి : మండలకేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు ఉషారాణి, శ్రీనివాస్, ఎంఎల్‌ఎంపీఎస్ అనూష, సువర్ణ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

• చిట్యాల: ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ, రాధిక, రమాదేవి పాల్గొన్నారు.

పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు

కట్టంగూర్ : సాందీపని పాఠశాలలో..

కట్టంగూర్, ఆగస్టు 17 : అప్యాయతకు అనుబంధానికి ప్రతీకైన రాఖీ పౌర్ణమిని కట్టంగూర్ సాందీపని పాఠశాలలో ముందస్తుగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హెచ్ఎం పోగుల రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: మండల కేంద్రంలోని జేఎంజే ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం రాఖీ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు విద్యార్థినులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి పంతంగి జానయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుంకెనపల్లి యూపీఎస్‌లో

చిట్యాల : సుంకెనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అక్షర కళాభారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం రక్షాబంధన్ నిర్వహించారు. చిన్నారులు ఒకరినొకరు రాఖీలు కట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శాంతకుమారి, సంస్థ అధ్యక్షుడు బాతరాజు రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.